ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

గురువారం 25 జూన్ 2026

## వింటెక్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్
# కనుకుంట్ల సుజాత జన్మదిన వేడుకలు



**ముషీరాబాద్, (ప్రజావినికిడి):** వింటెక్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కనుకుంట్ల సుజాత జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పెన్‌లు, పెన్సిల్‌లు, విద్యా కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని వింటెక్ ఫౌండేషన్ అధ్యక్షులు పాపని హేమంత్ కుమార్, సామాజిక కార్యకర్త నీలం వేణుగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల రూపంలో నిర్వహించడం ఆనందదాయకమని తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్య, ఆరోగ్యం, సామాజిక సేవా రంగాల్లో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మంకర్ నందలాల్, తరుణి,టింకూ, సన్నీ,కార్తీక్, విక్రమ్,శ్యామ్, నాగరాజ్,శ్రావణ్, సాయి,శ్రీకాంత్, ప్రసాద్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# షాద్ నగర్ ఎమ్మెల్యే శంకరయ్య కు ఉద్యమ కారులు రుణ పడి ఉంటారు..

## తెలంగాణ ఉద్యమ కారుల మనసులో మాట..

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
షాద్ నగర్ శాసన సభ్యులు,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆయన సొంత నిధులతో షాద్ నగర్ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో తెలంగాణ అమర వీరుల స్తూపం నిర్మించటం పట్ల ఉద్యమ కారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో ఉద్యమ నేత శాసన సభ్యులుగా రెండు పర్యాయాలు ఉన్నా ఉద్యమ కారులకు చేసిందేమీ లేదని , అమర వీరుల స్థూపం నిర్మించాలని ఉద్యమకారులు అనేక సార్లు విన్నవించుకున్న సంగతి తెల్సిందే. కానీ ఆచరణలో మాత్రం శూన్యం. వీర్లపల్లి శంకర్ శాసన సభ్యునిగా గెలిచిన సంవత్సరమే ఉద్యమ కారులను గౌరవించాడని, ఇప్పుడు తన సొంత ఖర్చులతో అమర వీరుల స్థూపం నిర్మించటం పట్ల పార్టీలకు అతీతంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు. వీర్లపల్లి శంకర్ కు తెలంగాణా ఉద్యమంలో భాగం కాకపోయినా ఉద్యమకారులంటే ఆయన ఎంతో గౌరవం ఇవ్వడం అభినందనీయం అనే చర్చ నియోజకవర్గంలో పార్టీలకు రాజకీయాలకు అతీతంగా జోరుగా సాగుతోంది. అమరవీరుల స్థూపం ఆవిష్కరణకు వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలోనే జరగాలని,ఆ రోజు నియోజకవర్గ వ్యాప్తంగా నిజమైన ఉద్యమకారులను ఆయనే స్వయంగా ఆహ్వానిస్తే ఆయన గౌరవం మరింత పెరుగుతుందని భావిస్తున్నారు. మొన్న జయశంకర్ వర్ధంతి రోజున జయశంకర్ కు నివాళులు అర్పించిన అనంతం ఆయన కోరిన విధంగా ఉద్యంకారులందరూ ఐక్యంగా ఉండటం కోసం పార్టీలకు అతీతంగా ఏకం కావడం కోసం కృషి జరుగుతున్నట్లుగా తెలుస్తుంది. అన్ని పార్టీలలో ఉన్న ఉద్యమ కారులు, గత పొలిటికల్ జాక్ నేతలు రహస్య సమావేశాలు ఏర్పాటు చేసుకొని ఒక "ఉద్యమ కారుల ఐక్య వేదిక" ను ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. త్వరలో ఈ నూతన కమిటీ ప్రకటన వెలువడే అవకాశం ఉంది..?



ప్రస్తుతం జేఏసీ అని చెప్పుకుంటున్న వాళ్ళు పూర్తిగా ఒక పార్టీకు సంబంధించిన వారు కావడం రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఇక్కడే ఈ జేఏసీ ఉండటం. వారు ఉద్యమకారులను కలుపుకొని పోకపోవడం అనేక విమర్శలకు తావిస్తుంది. ఈ పరిస్థితుల్లో వీర్లపల్లి శంకర్ కృషికి గుర్తింపు లభించకుండా కూడా జరుగుతుందా అనే చర్చ కూడా జరుగుతోంది. అందుకే ఆ గుర్తింపు ఎమ్మెల్యే శంకర్ కు దక్కాలంటే ఆయన కష్టానికి తగ్గ ప్రతిఫలం దక్కాలంటే ఆయనే స్వయంగా రంగంలోకి దిగి స్థూపాన్ని ఆవిష్కరించే కార్యక్రమాన్ని స్వచ్ఛందంగా నిర్వహించాలనేది ఉద్యమ కారుక అభిప్రాయంగా తెలుస్తోంది. చూడాలి ఎమ్మెల్యే ఎలాంటి ముందడుగు వేస్తారో..? అని ఉద్యమకారులు తమ మనసులో మాట చెబుతున్నారు.

## మాలిబన్ టీ టైమ్ బట్టర్ కుకీ ని ప్రవేశపెట్టిన రిలయన్స్ కన్స్యూమర్




**హిమాయత్ నగర్, (ప్రజావినికిడి):** రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ (ఆర్ సిపిఎల్ ) తన మాలిబన్ ఉత్పత్తుల శ్రేణిని విస్తరించుతూ, భారతీయుల అత్యంత ఇష్టమైన చాయ్-టైమ్ సంప్రదాయాన్ని దృష్టిలో ఉంచుకుని రూపొందించిన మాలిబన్ టీ టైమ్ బట్టర్ కుకీను మార్కెట్లో ప్రవేశపెట్టింది. కేవలం రూ.5 ధరతో అందుబాటులో ఉన్న ఈ కొత్త కుకీ, చాయ్‌తో బిస్కెట్లను ముంచి తినే వినియోగదారుల కోసం ప్రత్యేకంగా రూపొందించారని, సమృద్ధమైన బట్టర్ రుచి,కరకరలాడే టెక్స్చర్ టీలో ముంచినప్పుడు విరగకుండా ఉండే బలమైన నిర్మాణంతో మాలిబన్ టీ టైమ్ బట్టర్ కుకీ ప్రత్యేకతను సంతరించుకుందనీ పేర్కొంది. ఇతర ప్రముఖ బట్టర్ కుకీలతో పోలిస్తే 10 రెట్లు ఎక్కువ బట్టర్‌ను కలిగి ఉన్న ఈ కొత్త ఉత్పత్తి,కుటుంబ బడ్జెట్‌పై అదనపు భారం లేకుండా ప్రతిరోజూ చాయ్ తాగే క్షణాలను మరింత ప్రత్యేకంగా మార్చేందుకు రూపొందించారానీ వెల్లడించింది. ఈ కుకీపై చక్కెర పొరతో పాటు అంతర్జాతీయ శైలిలో రూపొందించిన ఎత్తైన చుక్కల డిజైన్ ఉందనీ, ఇది టీలో ముంచినప్పుడు కుకీ బలాన్ని పెంచి,వేడి టీలో ఎక్కువసేపు చెదరిపోకుండా ఉంచుతుందనీ, దీంతో వినియోగదారులు 'టీలో విరగని కుకీ' అనుభవాన్ని మరింత ఆనందంగా ఆస్వాదించగలుగుతారనీ పేర్కొంది. భారతదేశంలోని లక్షలాది టీ, బిస్కెట్ ప్రేమికులకు ఇది ఒక చిన్న కానీ విలువైన ఆనంద క్షణంగా నిలుస్తుందనీ వెల్లడించింది.

## సాంస్కృతిక'సాఫ్ట్ పవర్' కు అంతర్జాతీయ గుర్తింపు



**హిమాయత్ నగర్,(ప్రజావినికిడి):** 2014లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితి సాధారణ సభ వేదికపై "అంతర్జాతీయ యోగా దినోత్సవం" ఆలోచనను ప్రతిపాదించినప్పుడు,కేవలం 90 రోజుల్లోనే రికార్డు స్థాయిలో 177 దేశాల మద్దతుతో ఆ తీర్మానం ఆమోదం పొందుతుందని పేర్కొంది. 2014 డిసెంబర్ 11న ఐక్యరాజ్యసమితి జూన్ 21ను అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించడం కేవలం భారతదేశానికి దౌత్యపరమైన విజయమే కాకుండా,ఆధునిక చరిత్రలో భారతదేశ సాంస్కృతిక'సాఫ్ట్ పవర్' ప్రపంచ వ్యాప్తంగా అత్యంత విస్తృతంగా వ్యాపించడానికి నాంది పలికిన చారిత్రాత్మక ఘట్టంగా నిలిచింది. గత 12 సంవత్సరాల ప్రయాణం యోగా ఇక కొద్దిమంది యోగులు లేదా ఫిట్‌నెస్ స్టూడియోలకే పరిమితమైన సాధన కాదని స్పష్టంగా నిరూపించింది. అది ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ప్రజలను కలిపే ఒక సామూహిక సాంస్కృతిక భాషగా పరిణామం చెందిందాని పేర్కొంది. భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా యోగాను ప్రజల దైనందిన జీవితంలో అంతర్భాగంగా మార్చేందుకు కృషి చేస్తుండగా, విదేశాంగ మంత్రిత్వ శాఖ, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భారత రాయబార కార్యాలయాలు, హైకమిషన్‌లు యోగాను అంతర్జాతీయ దౌత్యంలో అత్యంత ప్రభావవంతమైన సాధనంగా మలిచాయనీ పేర్కొంది.

## బాలుడి అంత్యక్రియల సందర్భంగా ఘర్షణ..

### 13 మందిపై కేసు నమోదు



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
ఫరూఖ్‌నగర్ మండలం కంసాన్‌పల్లి గ్రామ పరిధిలోని నాగర్లగడ్డ తండాలో బాలుడి మరణం అనంతరం అంత్యక్రియలకు తరలిస్తున్న సమయంలో ఘర్షణ చోటుచేసుకున్న ఘటనపై షాద్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం,నాగర్లగడ్డ తండాకు చెందిన అమ్‌గోత్ అనిత కుమారుడు శివ (15) అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ నెల 19న మృతదేహాన్ని అంబులెన్స్‌లో తండాకు తీసుకెళ్తున్న సమయంలో కొందరు వ్యక్తులు తన కుమారుడి మరణానికి తామే కారణమని ఆరోపిస్తూ దాడికి పాల్పడ్డారని అనిత ఫిర్యాదులో పేర్కొన్నారు. హనుమంతు, నేనావత్ సాక్రి, జగ్గి,శారద, రమేష్,శ్రీకాంత్, శ్రీధర్,అమ్‌గోత్ ప్రేమ్,మిత్రా, చందర్ తదితరులు గుంపుగా వచ్చి తనతో పాటు కుటుంబ సభ్యులపై దాడి చేశారని ఆమె ఆరోపించారు. చేతులతో, కర్రలతో కొట్టడంతో పాటు కళ్లలో కారం చల్లారని,అసభ్య పదజాలంతో దూషించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనలో వెంకటేష్‌కు భుజం ఎముక విరగగా, శివకు కాలికి గాయాలు, సురేష్‌కు తలకు గాయమయ్యాయని, ఇతరులకు కూడా గాయాలయ్యాయని ఫిర్యాదులో వెల్లడించారు. గాయపడిన వారు చికిత్స పొందుతున్న కారణంగా ఫిర్యాదు ఇవ్వడంలో ఆలస్యం జరిగిందని పేర్కొన్నారు. ఫిర్యాదు ఆధారంగా షాద్‌నగర్ పోలీసులు బీఎన్‌ఎస్ సెక్షన్లు 118(1),352, 3(5) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కేసు దర్యాప్తును ఎస్ఐ రోయ్యాల ప్రణయ్ కుమార్ చేపట్టారు.

# వారెవ్వా ప్రజా పాలన..!

**రైతుల పొలాల వద్దకే వెళ్లి దరఖాస్తుల పరిష్కారం చేసిన అధికారులు.. - షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సరికొత్త రికార్డ్..**

**రైతుల భూ సమస్యలకు క్షేత్రస్థాయిలో పరిష్కారం.. - లక్ష్మీదేవిపల్లి గ్రామస్తుల ధరణి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు..**

**బయోమెట్రిక్ ద్వారా ఫైల్ ను క్లియర్ చేసిన అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి.. - రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి సమక్షంలో రైతుల సమస్యలు పరిష్కారం..**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
కొందరు మాటలు చెబుతారు చేతలు కనిపించవు..కానీ
షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాటల మనిషి కాదు చేతల మనిషి అని మరోసారి రుజువు చేసుకున్నారు. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణానికి ఏర్పాటు చేసిన మొదటి సభ సందర్భంగా ఇక్కడికి విచ్చేసిన రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి,ఆర్డీవో ఎన్ఆర్ సరిత తదితర రెవెన్యూ సిబ్బంది పెద్ద ఎత్తున హాజరయ్యారు. అయితే లక్ష్మీదేవిపల్లి గ్రామస్తుల భూ సమస్య కారణంగా 100 ఎకరాలకు పైగా ఎంతోమంది రైతులు ధరణిలో ఏర్పడిన సమస్యతో సతమతమయ్యారు. కానీ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో అధికారం యంత్రాంగం మొత్తం కదిలింది. రైతుల పంట పొలాల వద్దకు వెళ్లి అక్కడే అధికారులు కూర్చుని సమస్యను పరిష్కరించడం సరికొత్త రికార్డు నమోదయింది. సమస్యలు వెంటనే గ్రామస్తుల సమక్షంలో పరిష్కరించి ధరణి లోపాలను తొలగిస్తూ పరిష్కారం చేశారు.
రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని కొందుర్గు మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన రైతులు ఎన్నాళ్లుగానో ఎదుర్కొంటున్న భూ రికార్డుల సమస్యల పరిష్కారానికి అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టారు. లక్ష్మీదేవి పల్లి గ్రామ భూములు రెవెన్యూ పరంగా వెంకిర్యాల గ్రామ పరిధిలో నమోదై ఉండటంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్ఎస్ఆర్ ప్రకారం గ్రామ భూ విస్తీర్ణం 106 ఎకరాలు 34 గుంటలు ఉండగా, తాజా రికార్డుల్లో 118 ఎకరాలు 14 గుంటలు నమోదవడంతో దాదాపు 12 ఎకరాల అదనపు విస్తీర్ణం నమోదైనట్లు గుర్తించారు. అలాగే కొంతమంది రైతులు భూములు విక్రయించినప్పటికీ ఇప్పటికీ వారి పేర్లు లేదా వారి వారసుల పేర్లు రికార్డుల్లో కొనసాగుతుండగావాస్తవంగా భూములు పొందిన వారి పేర్లు నమోదు కాకపోవడంతో సమస్యలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో గ్రామస్తులు ఏకతాటిపైకి వచ్చి భూ సమస్యల పరిష్కారానికి ముందుకొచ్చారు. ఈ సమస్యను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి అదేవిదంగా కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ప్రజావాణిలో అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించడానికి వచ్చిన సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రత్యేకంగా స్పందించారు.
కార్యక్రమం అనంతరం అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి,ఆర్డీఓ సరిత,తహసీల్దార్ తదితర అధికారులు వెంకిర్యాల గ్రామ శివారులోని రైతుల పొలాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. రైతుల మధ్య కూర్చొని వారి సమస్యలను విన్న అధికారులు ప్రజాపాలన కార్యక్రమంలో సమర్పించిన దరఖాస్తులను అక్కడికక్కడే పరిశీలించి, సంబంధిత దరఖాస్తులపై సంతకాలు చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేశారు.
ధరణి రికార్డుల్లో ఉన్న పొరపాట్ల కారణంగా దాదాపు 100 ఎకరాలకు పైగా భూములకు సంబంధించిన సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడం విశేషంగా నిలిచింది. రైతుల వద్దకే వెళ్లి పంట పొలాల మధ్యలోనే సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు అధికారులు ముందుకు రావడాన్ని గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, రైతులకు న్యాయం జరిగేలా ప్రతి భూ సమస్యను పారదర్శకంగా పరిష్కరిస్తామని, ధరణి రికార్డుల్లో ఉన్న లోపాలను సరిదిద్ది అర్హులైన రైతులకు హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించడం ద్వారా ప్రజా పాలనకు ప్రభుత్వం నిదర్శనంగా నిలుస్తోందని పేర్కొన్నారు. గతంలో ధరణి అమలులో జరిగిన పొరపాట్లు, లోపాల కారణంగా అనేక మంది రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. వాస్తవంగా భూములు కలిగి ఉన్న రైతుల పేర్లు రికార్డుల్లో లేకపోవడం, భూములు విక్రయించిన వారి పేర్లు కొనసాగడం వంటి అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. ధరణి రికార్డుల్లో నమోదైన తప్పుల వల్ల రైతులు తమ హక్కులను కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని, అలాంటి ప్రతి సమస్యను ప్రభుత్వం ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కరిస్తోందని తెలిపారు. రైతుల పొలాల వద్దకే వెళ్లి సమస్యలను పరిశీలించడం ద్వారా వాస్తవ



పరిస్థితులను గుర్తించి వెంటనే పరిష్కార మార్గాలు చూపిస్తున్నామని చెప్పారు. లక్ష్మీదేవిపల్లి గ్రామానికి సంబంధించిన భూ రికార్డుల్లో ఉన్న వ్యత్యాసాలను గుర్తించి అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవడం సంతోషకరమని అన్నారు. ధరణి కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రతి రైతుకు న్యాయం జరిగే వరకు ప్రభుత్వం వెనుకడుగు వేయదని స్పష్టం చేశారు.
ప్రజాపాలనలో అందిన ప్రతి దరఖాస్తును నిష్పక్షపాతంగా పరిశీలించి అర్హులైన రైతులకు హక్కులు కల్పిస్తామని,
భూ రికార్డులను పారదర్శకంగా సరిచేసి రైతుల విశ్వాసాన్ని నిలబెట్టడం ప్రభుత్వ లక్ష్యమని వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. రైతుల భూములకు సంబంధించిన సమస్యలను ఇకపై కార్యాలయాల చుట్టూ తిరగకుండా, క్షేత్రస్థాయిలోనే పరిష్కరించే విధంగా చర్యలు కొనసాగిస్తామని తెలిపారు. గ్రామస్తులు అందరూ ఆశ్చర్యపడేలా కలెక్టర్ స్వయంగా తమ గ్రామానికి వచ్చి పంట పొలాల మధ్య బయోమెట్రిక్ ద్వారా ఫైల్ ను క్లియర్ చేసి సమస్యను పరిష్కరించి వెళ్లిపోవడంతో వారెవ్వా ప్రజాపాలన అంటున్నారు.





